క్లుప్తంగా

20న యోగాశ్రమంలో ఏకాదశి వేడుకలు

మందస: బొగాబందలోని యోగాశ్రమంలో ఈ నెల 20వ తేదీన భీష్మ ఏకాదశి వేడుకలు నిర్వహిస్తున్నట్టు యోగిని లక్ష్మీబాయిమాతాజీ ఆదివారం తెలిపారు. మాధవనాందసరస్వతి(హిమాచల్‌ప్రదేశ్) ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ఇళ్ల స్థలాలు ఇవ్వాలని విజ్ఞప్తి

టెక్కలి: జిల్లా వ్యాప్తంగా ఉన్న ట్రాన్స్‌జెండర్లకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కాశీవిశ్వేశ్వర ట్రాన్స్‌జెండర్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.హరినాథ్‌రెడ్డి కోరారు. ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. జిల్లా వ్యాప్తంగా సుమారు వంద మంది వరకు ట్రాన్స్‌జెండర్లు ఉన్నారన్నారు. వారికి ఇళ్ల స్థలాలు, హుద్‌హుద్ ఇళ్లు ఇచ్చి ఆదుకోవాలని విన్నవించారు.

ఆనందగిరి మెట్టపై జీజీజీ ఆలయ పునఃనిర్మాణం



కొండపై ఉన్న ఆలయం

మందస: మందస పట్టణంలోని ఆనందగిరి మెట్టపై గంగాధర గరుడ గోవిందాలయం పునఃనిర్మాణం జరుగుతోంది. మందస సంస్థానాన్ని పరిపాలించే జమీందారుల కాలంలో ఈ ఆలయం నిర్మించబడిందని పెద్దలు చెబుతారు. మహాశివరాత్రి రోజున అధికసంఖ్యలు భక్తులు ఆలయానికి వస్తారు. స్థానికులు కూడా కొండపైకి స్వామిని దర్శించుకుంటారు. ఆలయానికి మెట్లు లేకపోవడం, శిథిలావస్థకు చేరుకోవడంతో భక్తులు స్వచ్ఛందంగా ఆలయ పునఃనిర్మాణం చేపట్టారు. విగ్రహాలు, మండపం, మెట్లు నిర్మాణానికి దాతలు సహకరిచండంతో ఆలయం పూర్వకళ సంతరించుకుంటోంది. పునఃప్రతిష్టతో మళ్లీ ఆలయానికి పూర్వ వైభవం వస్తుందని ఆలయ కమిటీ ప్రతినిధులు చెప్పారు.

అప్సా ఉపాధ్యక్షుడుగా కృష్ణమూర్తిరెడ్డి



కృష్ణమూర్తిరెడ్డిని అభినందిస్తున్న ప్రతినిధులు

ఇచ్ఛాపురం: ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ (అప్సా) ఉపాధ్యక్షుడుగా స్థానిక న్యాయవాది దక్కత కృష్ణమూర్తిరెడ్డి ఎన్నికయ్యారు. అప్సా ఆధ్వర్యంలో తిరుపతిలో ఆదివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శాంతినికేతన్ ప్రైవేటు పాఠశాల చైర్మన్‌గా ఉన్న కృష్ణమూర్తిని ఉపాధ్యక్షుడుగా ఎన్నుకున్నారు. ఈయన్ని సంఘ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వి.సుందరం, కౌన్సిల్ ప్రెసిడెంట్ కె.చంద్రశేఖర్, అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం రాజు, విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు గణపతి, పాపారావు, అప్పలాచారిలు అభినందించారు.

వైఎస్సార్‌సీపీలో పలువురు చేరిక



వైకుంఠరావుకు పార్టీ కండువ వేస్తున్న ఎంపీపీ దేవదాస్‌రెడ్డి

కంచిలి: దోలగోవిందపురం పంచాయతీ రేఖాదేవిపురం గ్రామానికి చెందిన పలువురు వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరిలో టీడీపీ సీనియర్ కార్యకర్త బత్తుల వైకుంఠరావు తదితరులున్నారు. వీరికి ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయ రావు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డు కేశవపాత్రో, నాయకుడు దుర్గాసి ధర్మారావు, ఆర్‌ఎంపీ వైద్యుడు నీలాంచల్ పండా, బర్రి బాబూరావు, ఉప సర్పంచ్ కాళ్ల వెంకటరావు, కర్తలి నాగేశ్వర రావు ఉన్నారు.

జెడ్పీ చైర్‌పర్సన్ పరామర్శ



ఢిల్లేశ్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న దృశ్యం

కవిటి: కె.కొత్తూరుకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు ఎర్ర ఢిల్లేశ్ కుటుంబాన్ని వైఎస్సార్ సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా విజయ ఆదివారం పరామర్శించారు. ఢిల్లేశ్ తల్లి.. కవిటి కొత్తూరుకు చెందిన వై.దమయంతి ఇటీవల చనిపోవడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి సంతాపాన్ని తెలియజేశారు. నాయకులు పూడి నీలాచలం, పిన్నింటి జయరాం, దుద్ది ధర్మారావు ఉన్నారు.

సచివాలయాలు ఆధునిక దేవాలయాలు

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ



సచివాలయ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న చైర్‌పర్సన్ విజయ, ఎంపీపీ నిమ్మన దాస్

సోంపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయాలు ఆధునిక దేవాలయాలుగా విరాజిల్లుతున్నాయని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి పిరియా విజయ అన్నారు. జింకిభద్ర గ్రామంలో రూ. 40 లక్షలతో నిర్మాణం చేపట్టిన సచివాలయ భవనాన్ని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్‌తో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలు అనే లక్ష్యంతో సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సచివాలయాల ఏర్పాటుతో గ్రామస్థాయిలోనే ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, సమస్యలు పరిష్కరించడంలో ఈ ఐదు సంవత్సరాల ప్రభుత్వ పాలనలో సాధించిన అతిపెద్ద విజయం అన్నారు. ప్రభుత్వ పథకాలు అందజేయడం కోసం ఇంటి వద్దకే అధికారులు, ప్రజా ప్రతినిధులు రావడం వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఘనతే అన్నారు. గత ప్రభుత్వాలకు, ఈ ప్రభుత్వానికి తేడాను ప్రజలు గమనించాలన్నారు. నిరంతరం ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయడానికి ప్రతిఒక్కరూ కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తామాడ పద్మావతి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు శిలగాన భాస్కరరావు, జేసీఎస్ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు రౌతు విశ్వనాథం, కవిటి మేజర్ పంచాయతీ సర్పంచ్ పూడి లక్ష్మణరావు, ఎంపీటీసీ సభ్యుడు పొడుగు కామేష్, పార్టీ నాయకులు సాహుకారి జానీ, కోట్ని శ్రీనివాసరావు, బత్తుల శంకర్, ఎన్ని అజయ్, తూపెల్లి ప్రసాద్, రాజాపు లక్ష్మణ్, అనంత్ పెద్దకోట పాల్గొన్నారు.

మండల సమావేశానికి అధికారుల గైర్హాజర్

- కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలని సభ్యుల తీర్మానం



అధికారుల గైర్హాజర్‌పై ప్రశ్నిస్తున్న ఎంపీటీసీ సభ్యుడు రాజశేఖర్

కోటబొమ్మాళి: ఎంతో ప్రాధాన్యం ఉన్న మండల సర్వసభ్య సమావేశానికి అధికారులు హాజరు కాకపోతే ఎలా అని సభ్యులు ప్రశ్నించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య (బడ్జెట్) సమావేశం ఎంపీపీ రోణంకి ఉమా అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. అయితే పలుశాఖల అధికారులు గైర్హాజరయ్యారు. దీంతో ఎంపీపీ ఉమాతోపాటు మండల ప్రత్యేక ఆహ్వానితుడు రోణంకి మల్లేశ్వరరావు, చిన్నసాన ఎంపీటీసీ సభ్యుడు నంబాళ్ల రాజశేఖర్ తదితర సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రెవెన్యూ, ఎస్‌ఈబీ, పోలీసు, అగ్నిమాపక, వంశధార, ఇరిగేషన్, పసుసంవర్ధక, మత్స్యశాఖలకు చెందిన అధికారులు సమావేశానికి డుమ్మాకొట్టారు. దీంతో వీరిపై చర్యలకు కలెక్టర్‌కు నివేదిక పంపాలని సభ్యులు తీర్మానం చేశారు. వెస్ ఎంపీపీ బోయన నాగేశ్వర రావు మాట్లాడుతూ.. కోటబొమ్మాళి పంచాయతీ ఉప్పరపేటలో మంచినీటి సరఫరా సక్రమంగా లేనప్పటికీ ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ కావ్యశ్రీ పట్టించుకోవడంలేదని ఆరోపించారు. అలాగే జల్‌జీవన్ పథకం పనుల నిర్వహణపై తీరుమార్చుకోవాలన్నారు. కొత్తపల్లి, తిలారు, రేగులపాడు, గంగరాం, లఖందిడ్డి పంచాయతీల్లో గృహ నిర్మాణాలకు సంబంధించి రెవెన్యూ అధికారులు పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వడంలేదని, అలాగే హౌసింగ్ ఏఈ పాపినాయుడు బిల్లుల మంజూరులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సభ్యులు బొమ్మాలి రాము, దుంగ శిమ్మన్న సభ దృష్టికి తీసుకొచ్చారు. సమావేశంలో జెడ్పీటీసీ సభ్యుడు దుబ్బ వెంకటరమణారావు, వైస్ ఎంపీపీ దుక్క రోజారాణి, కాళింగ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.హేమసుందరరాజు, ఎంపీడీవో వై.పద్మజ, ఈవోపీఆర్డీ బి.రామారావు, ఈవో చింతాడ సన్యాసి పాల్గొన్నారు.

సంఘ భవనాలకు జెడ్పీ చైర్‌పర్సన్ శంకుస్థాపన



పట్టుశాలి సంఘ భవనానికి భూమి పూజ చేస్తున్న చైర్‌పర్సన్ విజయ



విశ్వబ్రాహ్మణ సంఘ భవనానికి భూమి పూజచేస్తూ..



సహలాలపుట్టుగలో సీసీరోడ్డును ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ విజయ

సోంపేట: వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. సోంపేట, జింకిభద్ర గ్రామ పంచాయతీల పరిధిలో పలు సంఘాల సామాజిక భవనాల నిర్మాణానికి ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్‌తో కలిసి ఆదివారం భూమి పూజ చేశారు. సోంపేట పట్టణంలో పట్టుశాలీలు, జింకిభద్ర పంచాయతీ పరిధిలో విశ్వబ్రాహ్మణ సామాజిక భవనాలకు, అసిరి పోలమాంబ యువజన సంఘ భవనాల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు, జేసీఎస్ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు రౌతు విశ్వనాథం, ఎంపీటీసీ సభ్యుడు పొడుగు కామేష్, పట్టుశాలి సంఘ ప్రతినిధులు డి.ప్రకాశరావు, వి.ప్రభాకరరావు, హరినారాయణ, గిరిబాబు, రాజాబాబు, శ్రీరాం, విశ్వబ్రాహ్మణ సంఘప్రతినిధులు కాశి విశ్వేశ్వరరావు, తూపెల్లి ప్రసాద్, బైరి కుమారస్వామి ఉన్నారు.

సహలాలపుట్టుగలో..

కవిటి: సహలాలపుట్టుగ పంచాయితీలో పలు అభివృద్ధి పనులకు జెడ్పీ చైర్‌పర్సన్, ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి పిరియా విజయ ఆదివారం శంకుస్థాపన చేశారు. బొయితిపుట్టుగలో రూ. 2.50 లక్షలతో నిర్మితమైన సీసీ రోడ్డు, రూ.2.20 లక్షలతో మంచినీటి బోరు నిర్మాణానికి, బెవరపుట్టుగలో రూ. ఐదు లక్షలతో ఆలయ ప్రహరీ నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కడియాల ప్రకాష్, ఏఎంసీ వైస్ చైర్మన్ యలమంచిలి నీలయ్య, పిన్నింటి తిలక్, సర్పంచ్ లక్ష్మీప్రధాన్, ఎంపీటీసీ సభ్యురాలు బడ్డాయి దమయంతి, పి.శేఖర్, బద్రి ప్రకాష్, దుగాన భద్రాచలం, పిరియా కృష్ణారావు, దుద్ది ధర్మారావు, రవిప్రధాన్, మురళీ, గోవింద్ ఉన్నారు.

నేడు బారువలో వైఎస్సార్‌సీపీ ముఖ్య క్యాడర్ సమావేశం

కంచిలి: సోంపేట మండలం బారువ బీచ్ రిసార్టులో సోమవారం ఇచ్ఛాపురం నియోజవర్గ వైఎస్సార్‌సీపీ ముఖ్య క్యాడర్ సమావేశం నిర్వహించనున్నట్లు నియోజకవర్గ ఇన్‌చార్జి, జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ తెలిపారు. ఈ మేరకు ఆమె క్యాంపు కార్యాలయం నుంచి పత్రికా ప్రకటనను ఆదివారం విడుదల చేశారు. ఈ సమావేశానికి శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గం డిప్యూటీ రీజనల్ కో–ఆర్డినేటర్, విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరవుతారన్నారు. ఉదయం తొమ్మిది గంటలకు నియోజకవర్గంలోని నాలుగు మండలాలు, మున్సిపాలిటీ పరిధిలోని నేతలంతా హాజరు కావాలని కోరారు.

ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం



ఎరీక్ష కేంద్రంలోకి వెళ్లేందుకు వేచిఉన్న విద్యార్థులు

కోటబొమ్మాళి: స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ఆదివారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. కోటబొమ్మాళి, సంతబొమ్మాళి కేజీబీవీ, వంశధార ప్రైవేటు కళాశాలలకు చెందిన 120 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ల్యాబ్‌లో ఏర్పాట్లు చేసినట్లు ప్రిన్సిపాల్ టి.సంతోషి తెలిపారు.

నేడు వజ్రపుకొత్తూరు మండల సమావేశం

వజ్రపుకొత్తూరు: వజ్రపుకొత్తూరు మండల సర్వసభ్య సమావేశాన్ని సోమవారం ఉదయం పది గంటలకు నిర్వహిస్తున్నట్టు ఇన్‌చార్జి ఎంపీడీవో డిక్కల తిరుమలరావు ఆదివారం తెలిపారు. ఎంపీపీ ఉప్పరపల్లి నీలవేణి అధ్యక్షతన జరగనున్న సమావేశానికి సభ్యులు, అన్నిశాఖల అధికారులు హాజరు కావాలని కోరారు.

మంత్రిని కలిసిన అరసవల్లి ఆలయ ఈవో



మంత్రి ధర్మానకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న రమేష్‌బాబు

శ్రీకాకుళం రూరల్: దేవదాయశాఖ డిప్యూటీ కమిషనర్‌గా పదోన్నతిపై అరసవల్లి ఆలయ ఈవోగా బాధ్యతలు చేపట్టిన రమేష్‌బాబు మంత్రి ధర్మాన ప్రసాదరావును పెదపాడులోని క్యాంప్ కార్యాలయంలో ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈయనతోపాటు ఆలయ పాలకమండలి సభ్యుడు మండవల్లి రవి, సూపరింటెండెంట్ కృష్ణమాచార్యులు ఉన్నారు.

యువతరం సేవాసమితి ఔదార్యం



చెక్కురూపంలో సాయాన్ని అందజేస్తున్న సభ్యులు

వజ్రపుకొత్తూరు: పలాస మండలం లొత్తూరుకు చెందిన సవర ఇంద్రజ తోటి పిల్లలతో కలిసి ఆడుకుంటుండగా అగ్ని ప్రమాదానికి గురైంది. దీంతో బాలిక శరీరం కాలిపోయింది. వీరిని నిరుపేద కుటుంబం. ఈ విషయం తెలుసుకున్న పూండికి చెందిన యువతరం సేవా సమితి సభ్యులు రూ.15 వేలు సేకరించారు. ఈ మొత్తాన్ని యువతరం సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు చింత మురళి, సభ్యులతో కలిసి ఇంద్రజ కుటుంబానికి ఆదివారం అందజేసి వైద్యం కోసం వినియోగించాలని కోరారు. కార్యక్రమంలో గొరక సునీల్, వెంకటరమణ, లింగరాజు, లక్ష్మణరావు, జగ్గారావు, రవితేజ ఉన్నారు.

కృపారాణి పరామర్శ



పరామర్శలో కృపారాణి తదితరులు

కోటబొమ్మాళి: కొత్తపేటకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు, మాజీ సర్పంచ్ రాంపాత్రుని ముకుంద రెడ్డి ఇటీవల మృతి చెందారు. దీంతో అతని కుటుంబ సభ్యులను కేంద్రమాజీ మంత్రి కిల్లి కృపారాణి ఆదివారం పరామర్శించారు. ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని ముకుందరెడ్డి భార్య, కొత్తపేట సర్పంచ్ సావిత్రితో అన్నారు. అలాగే కాళింగ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.హేమసుందరరాజు, నాయకులు అన్నెపు రామారావు, రోణంకి మల్లయ్య, దుక్క రామకృష్ణ, రంజాన్‌రాజాబాయ్, పేడాడ వెంకటరావు, ఎస్.వినోద్ కూడా ముకుంద రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఘంటశాలకు ఘనంగా నివాళులు



ఘంటశాల చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గాయకులు

శ్రీకాకుళం: శ్రీకాకుళం కలెక్టర్ బంగ్లా ఎదురుగా ఉన్న పెంకి నాగేశ్వరరావు సంగీత కళాశాలలో ఘంటశాల వెంకటేశ్వరరావు 50వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఘంటశాల చిత్రపటానికి పలువురు గాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలుగుజాతి గౌరవాన్ని, కీర్తిని ఎంతగానో వ్యాపింప చేసిన ఘంటశాలను ఎప్పటికీ మరచిపోలేమని కొనియాడారు. ఆయన పాటలు ఎంతగానో ప్రాచుర్యం పొందాయని గుర్తు చేశారు. కార్యక్రమంలో గాయకులు కె.ఎల్.ఎన్.మూర్తి, ఎం.వి.కామేశ్వరరావు, సి.రమేష్, కె.ఫాల్గుణరావు, ఎ.బాబూరావు, డి.హేమచంద్ర, వి.జె.కె.మూర్తి, బి.శారద, రాజేశ్వరి, సోడవరం ఈశ్వరరావు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో సత్తా



ప్రశంసాపత్రం, షీల్డ్ అందుకుంటున్న సంతోష్ కుమార్

రణస్థలం: విశాఖపట్నంలో శని, ఆదివారాల్లో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో పైడిభీమవరం విద్యార్థులు సత్తా చాటారని టైగర్ కరాటే అసోసియేషన్ మాస్టర్ శింక సంతోష్ కుమార్ తెలిపారు. సోటోకన్ నేషనల్ ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్–2024 పోటీలు సినీ నటుడు సుమన్ ఆధ్వర్యంలో జరిగాయి. ఉత్తమ ప్రతిభ కనబర్చిన పైడిభీమవరం విద్యార్థుల తరఫున టైగర్ కరాటే మాస్టర్ సంతోష్‌కు సినీ నటుడు సుమన్ ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు.

సేవలతోనే ఉద్యోగికి గుర్తింపు



శ్రీకాకుళం: విఠలేశ్వరరావు దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం/శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ):

సేవలే ఉద్యోగికి మంచి గుర్తింపునిస్తుందని జేఏసీ వ్యవస్థాపకుడు జె.భీమశంకర్, మంత్రి వెంకటస్వామి, శోభారాణిలు అన్నారు. నగరంలోని 80 అడుగుల రోడ్డులోని ఓ ప్రైవేటు హోటల్‌లో జిల్లా యూనైటెడ్ ఎన్జీవోస్ ఆధ్వర్యంలో బదిలీపై వెళ్తున్న ఏఎస్పీ విఠలేశ్వరరావు ఆత్మీయ అభినందన సభను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విఠలేశ్వరరావును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎన్.ఎస్.వి.ప్రసాద్, సీహెచ్ కృష్ణమోహన్, వి.జగన్నాథంనాయుడు, జోగినాయుడు, మణికంఠ, శివతేజ, రమణ, ప్రభాస్, మణిశర్మ పాల్గొన్నారు.

ముగిసిన యోగా తరగతులు

శ్రీకాకుళం కల్చరల్: ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో ఆరు రోజులుగా ఇందిరా విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించిన హ్యాపినెస్ శిక్షణ తరగతులు ఆదివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా టీచర్ నంబాళ్ల కల్పన మాట్లాడుతూ.. సుదర్శన క్రియవలన మానసిక, ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో 40 మంది సాధకులు పాల్గొన్నారు.

శివాజీనగర్‌ను గాలికొదిలేశారు



మంత్రి సమక్షంలో వైఎస్సార్‌సీపీ కండువాలు వేసుకుంటున్న టీడీపీ నాయకులు

- తనను తిట్టడానికో పత్రిక నడుపుతున్నారు
- వైఎస్సార్‌సీపీలో పలువురు చేరిన సందర్భంగా మంత్రి అప్పలరాజు



మాట్లాడుతున్న మంత్రి అప్పలరాజు

కాశీబుగ్గ: శివాజీనగర్ పేరుతో కాలనీని ఏర్పాటు చేసిన టీడీపీ నాయకులు దాన్ని అభివృద్ధి చేయకుండా గాలికి వదిలేశారని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. తనను తిట్టడానికి ప్రత్యేకంగా ఓ పత్రికను ప్రతిపక్ష నాయకురాలు గౌతు శిరీష నడుపుతున్నారని వ్యాఖ్యానించారు. పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ 20వవార్డు శివాజీనగర్‌లో మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు బమ్మిడి సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో టీడీపీకి చెందిన పలువురు మంత్రి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో ఆదివారం చేశారు. వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి మాట్లాడారు. టీడీపీ నాయకులు గాలికొదిలేసిన శివాజీనగర్‌లో తాము అధికారంలోకి వచ్చిన తరువా కోటి రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. పట్టణంలోని ఏమూలకు వెళ్లిన తమ హయాంలో జరిగిన అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తోందన్నారు. డబ్బున్న నాయకులు కావడంతో పత్రికలు పెట్టుకుని తనను తిడుతున్నారన్నారు. బానిస బతులకు వ్యతిరేకంగా గౌతు లచ్చన్న పోరాడితే తండ్రి, తనయురాలు మాత్రం పలాస వారిని బానిసలుగా ఉండమని అంటున్నారన్నారు. రోజులు మారాయని.. ప్రజలు మరోసారి వారిని తిరస్కరించడం ఖాయమన్నారు. కార్యక్రమంలో పార్టీ వార్డు ఇన్‌చార్జి అంబటి ఆనంద రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ బోర కృష్ణారావు, సీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ డబ్బీరు భవానీశంకర్, ఏఎంసీ చైర్మన్ పి.వి.సతీష్, జిల్లా కార్యదర్శి బడగల బాలచంద్రుడు, జేఏసీ చైర్మన్ బల్ల శ్రీనివాసరావు, అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు, నక్క అనీల్‌కుమార్ ఉన్నారు.

వైభవంగా విగ్రహ శోభాయాత్ర



శోభాయాత్రలో భాగంగా వాహనాలపై విగ్రహాలు



కోలాటం ప్రదర్శన

గార: శ్వేతగిరిపై వీరవసంతేశ్వర దేవాలయాలు ప్రాణప్రతిష్ట మహోత్సవం సందర్భంగా ప్రతిష్ట చేసేందుకు తయారు చేసిన పంచలోహ విగ్రహాలకు ఆదివారం సాయంత్రం వైభవంగా శోభాయాత్ర నిర్వహించారు. అయ్యప్ప, వల్లీదేవసమేత సుబ్రహ్మణ్యేశ్వరుడు, గణపతి, రాజరాజేశ్వరి, నాగదేవత, నవగ్రహాలను వాహనంపై ఉంచి మంగళవాయిద్యాలు, కోలాటాల మధ్య గ్రామాల్లో యాత్రను నిర్వహించారు. మండల కేంద్రమైన గార, తొల్లవలస, బోరవానిపేట, శాలిహుండం, పూసర్లపాడు, బూరవెల్లి గ్రామాల్లో యాత్ర సాగింది. జెడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు మార్పు ధర్మారావు, నాయకులు గొండు భాస్కరరావు, కొంక్యాన ఆదినారాయణ తదితర ప్రజాప్రతినిధులు యాత్రలో భాగస్వాములయ్యారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మహేంద్రాడ రవికుమార్ శర్మ, బంకుపల్లి నాగరాజుశర్మ, యోగీశ్వర శర్మ, కిశోర్‌శర్మ, మహేంద్రాడ సాయిశర్మలు పాల్గొన్నారు.

ఫ్లై ఓవర్ నిర్మాణం వద్దు



సమావేశంలో పాల్గొన్న రణస్థలం ఫ్లై ఓవర్ వ్యతిరేక కమిటీ సభ్యులు

రణస్థలం: మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై ఫ్లైఓవర్ నిర్మాణానికి చేస్తున్న సర్వేను నిలుపుదల చేయాలని రణస్థలం ఫ్లై ఓవర్ వ్యతిరేఖ కమిటీ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. జే.ఆర్.పురం గ్రామస్తులు, వ్యాపారస్తులు ఫ్లై ఓవర్ నిర్మాణానికి వ్యతిరేకంగా ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫ్లై ఓవర్ నిర్మాణం వల్ల ప్రస్తుత నివాసాలకు తీవ్ర విఘాతం కలుగుతుందని, వ్యాపారాల దెబ్బతింటాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టవద్దని నిరసన తెలిపారు. ఈ సమావేశంలో జే.ఆర్.పురం సర్పంచ్ బవిరి రమణ, ఎంపీటీసీ సభ్యుడు పచ్చిగుళ్ల సాయిరాం, కమిటీ సభ్యులు డీజీఎం శ్రీనివాసరావు, ఇ.తిరుపతిరాజు, అల్లు యుగంధర్, డి.రామారావు, టీకె బ్రహ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
శ్రీకాకుళం
9912220343
Office mail : sklmadvt@gmail.com